
# పెళ్ళిగోల

దుర్గాచరణ్

లోకం శోకసముద్రంలా ఉంది భీమారావుకి. అందులో తను మునుగుతాడా తేలుతాడో అన్నది కాలమే నిర్ణయించాలి. ఇంకా పది రోజులే గడువుంది. సుకుమారి గుర్తుకు వస్తేచాలు, గుండె లటుక్కున లడ్డుండలా ఎగిరి గొంతులో కూర్చుంటూంది. కష్టం మీద దిగమింగి ఎలాగో తమాయించుకున్నాడు.

ఆఫీసుపని చెయ్యబుద్ధి కావడం లేదు. కనీసం తన గోడు వినేవాడు దొరికినా కొంతనయం. ఆప్తమిత్రుడు సుబ్బుగాడు గుర్తొచ్చాడు భీముడికి. వాడి ఆఫీసు చాలా దగ్గరే. వెంటనే ఫైలు మూసి బయల్దేరాడు.



'అమ్మయ్య! వీడికోసం ఎన్ని కేంటీన్లు, హోటళ్ళు, స్వీటు షాపులు గాలించాలో అని భయపడ్డాను. సీట్లోనే ఉన్నాడు వెధవ' ఆనందంగా అనుకున్నాడు.

అయితే సుబ్బారావు సీట్లో ఉన్నమాట నిజమే గానీ యమా బిజీగా ఉన్నాడు... పని చేస్తూ కాదు గుడ్లు మిటకరించి నోరు తెరిచి మధ్యమధ్య లొట్టలేస్తూ అదే పనిగా తెగచూస్తున్నాడు. ఎదుటి వేపు. రకరకాలుగా ఏంగిల్స్ మారుస్తున్నాడు. అయితే చూపుల్లో మాత్రం మార్పులేదు.

భీమారావుకి అర్థంకాలేదు సుబ్బు అంతలా ఎవర్ని చూస్తున్నాడో. ఎదురుగా చూస్తే పాపాయమ్మ సీరియస్‌గా టిఫిన్ తింటూంది, గంగాళం సైజు డబ్బా లోంచి తీసుకొని. గతుక్కుమన్నాడు భీమారావు. ఆవిడ వయసు యాభై దాటింది. మనిషి సూర్యకాంతం టైపు. కొంపతీసి ఆవిణ్ని గాని వీడు.... 'ఛీఛీ!! వెధవకి సిగ్గులేదు. ఆవిడగానీ వీడి వెర్రి చూపుల్ని గమనించిందో పట్టుకొని చితక్కొట్టి చింతకాయ పచ్చడిచెయ్యడం ఖాయం!' కంగారుగా అనుకున్నాడు.

"సుబ్బూ... ఒరేయ్ సుబ్బిగా...!" గట్టిగా పిలిచాడు.

సుబ్బు పలకలేదు. చూప మరల్చలేదు. లొట్టలింకా కంటిన్యూ అవుతూనే ఉన్నాయి.

అలా కాదని పక్కనే ఉన్న రూళ్లకర్రని అందుకొని గట్టిగా ఒక్కటిచ్చుకున్నాడు. అంకుశం పోటు తిన్న ఏనుగులా మూలిగి భీముణ్ని చూశాడు సుబ్బు.

వెంటనే "ఎప్పుడొచ్చావురా భీవుడూ... పద, కేంటీన్ కెళ్దాం" అన్నాడు ఆనందంగా.

కేంటీనుకి వీడితో.. ఇంకా నయం.. నెల జీతం హుష్‌కాకీ అయిపోదూ? "అబ్బే! వద్దురా. నాకు ఆకలిగా లేదు" అనేశాడు.

"ఒరేయ్ పీనాసి వెధవా! జాయినింగు పార్టీఅడిగితేనే జీళ్లు కొనిచ్చినవాడివి. నీ సంగతి నాకు తెలీదూ. బిల్లు నేనిస్తాగానీ పద వేషాలెయ్యక" అంటూ సీట్లోంచీ లేచాడు సుబ్బు.

"అది సరేగాని సుబ్బూ, పాపాయమ్మని ఎందుకురా అంతలా లొట్టలేస్తూ చూస్తున్నావు?" దారిలో రహస్యంగా అడిగాడు భీముడు.

"ఛీ!" సిగ్గుపడ్డాడు సుబ్బు, "అది అవిడని చూడ్డం కాదురా, ఆవిడ ఏం తింటూందా అని చూశా. ఎంతసేపు ట్రై చేసినా అదేంటో తెలీలేదు. వాసన మాత్రం అదిరిపోయిందనుకో" తన్మయంగా చెప్పాడు మరోసారి లొట్టలేస్తూ.

"ఛీ! నీ తిండి పిచ్చి తగలెయ్య! అసలు నిన్ను కాదు. నిన్నిలా బకాసురుడి బాబులా తయారుచేసి దేశం మీది కొదిలేసి పోయిందే మీ బామ్మ, ఆవిడ ననాలి! తిండి మీద చూపించిన ఇంట్రెస్టులో వెయ్యో వంతు పెళ్లి మీద చూపించురా బడుద్ధాయ్!"

"అబ్బ, సరేరా. నీకన్నా ఆరేళ్లేగా నేను పెద్ద! అవును గానీ భీవుడూ. తెగులు తగిలిన కోడిలా అంత డల్‌గా ఉన్నావేంరా?" ఆప్యాయంగా అడిగాడు టేబుల్ నిండా పేర్చుకున్న టిఫిన్ ప్లేటు మీద మెరపుదాడి ప్రారంభించబోతూ.

తన బాధని మిత్రుడు పట్టించుకున్నాడన్న ఆనందంలో ఉపమానాల గురించి అట్టే పట్టించుకోలేదు భీవుడు.

వెంటనే సీను మారిపోయింది. పరిసరాలన్నీ రెహమాన్ ట్రైపులో విషాదసంగీతాన్ని ఆలపించడం మొదలెట్టాయి డీటీఎస్ ఎఫెక్ట్‌తో. గీతాంజలి సినిమాలో నాగార్జున లాంటి ఎక్స్‌ప్రెషనిస్తూ, చేతుల్లోకి తలవేలాడేసి, టేబుల్ మీదికి ఒరిగాడు భీముడు. జేబులోంచీ రుమాలు తీసి ముక్కు....

జరగబోయే ప్రమాదాన్ని గుర్తించి ఎలర్టయిపోయాడు సుబ్బు. మెరపువేగంతో అమాంతం టేబుల్‌ని పక్కకి లాగేశాడు. "ఒరేయ్ భీవుడూ! నా తిండి పూర్తయేదాకా నువ్వు ఏడుపు మూడ్‌లోకి వెళ్లావని మాటియ్యి" అన్నాడు ఎందుకేనా మంచిదని.

బిల్లు స్వయంగా ఓనరే తెచ్చి ఇచ్చాడు భక్తిగా. సు బ్బుపుణ్యమా అని అతను త్వరలోనే ఫైవ్‌స్టార్ హోటల్ పెట్టబోతున్నాడు మరి.

"ఇప్పుడు చెప్పరా నీ సోది" అంటూ వెనక్కి చేరబడ్డాడు సుబ్బు. మళ్లీ యథాప్రకారం నాగార్జున ఫీలింగ్సూ, రెహమాన్ మ్యూజిక్కూ వగైరా ప్రారంభం అయిపోయాయి.

"సుబ్బూ! సుక్కుకీ నాకూ ఈ నెలాఖర్న పెళ్లిరా!"

ఒక్క ఉదుటున కుర్చీలోంచీ లేచి 'కఁయ్'మని ఈలేశాడు సుబ్బు.

బిత్తరపోయి చూశాడు భీముడు.

"కంగ్రాట్స్‌రా! సుక్కు అంటే మీ మరదలేగా? మరింకేం ఒరేయ్, ఇప్పుడే చెప్తున్నాను వంటలు మాత్రం కేటరింగ్‌కి ఇవ్వొద్దురోయ్. ఎలాగా మీ అత్తారిది చక్కగా పల్లెటూరేగా! ఈ సిటీలో ప్రతీ ఫంక్షన్‌కీ బిరియానీలూ, పలావులూ తినీతినీ నోరు చెడిపోయింది గానీ, చక్కగా నీ పెళ్లికి బూరెలూ, బొబ్బట్లూ, పులిహోరా, కందా-బచ్చలికూరా" తన్మయంగా భవిష్యత్తులోకి చూడసాగాడు సుబ్బు.

భీమారావుకి ఏడుపొచ్చింది. ఒళ్లు మండింది. జుట్టు పీక్కోవాలనిపించింది. కసిగా సుబ్బిగాణ్ని కరిచెయ్యాలనిపించింది. ఏ ఒక్కటీ చెయ్యలేక నిస్సహాయంగా చూశాడు మిత్రుడిని.

సుబ్బారావు కళ్లు ఇంకా అరమోడ్పులుగానే ఉన్నాయి. బహుశా ఊహల్లోనే తన పెళ్లిభోజనం లాగించేస్తూ ఉండి ఉంటాడు.

కసిగా తిట్టుకున్నాడు భీవుడు. "ఒరేయ్ సుబ్బూ! నీకు నేనేం ద్రోహం చేశాన్రా?" జాలిగొలిపేలా అడిగాడు. "నా బాధ చెప్పుకుందామని వస్తే ఇక్కడికి లాక్కొచ్చి నీ పిచ్చి తిండి ప్రతాపాన్ని సెవెంటీ ఎమ్మెమ్‌లో చూపించి హడలగొట్టించావు ఇంతసేపూ. పోనీ పెళ్లి తప్పించే ఉపాయం చెప్తావేమోననుకుంటే, పెళ్లి వంటల గురించి నీ ఆలోచన. ఒరేయ్ రేపొద్దున నేను ఛస్తేనైనా ఏడుస్తావా లేకపోతే గారెలూ, నువ్వులుండలూ తల్చుకొని లొట్టలేస్తావా?"

"అబ్బే! అలా చెయ్యనురా" బిక్కమొహం పెట్టాడు సుబ్బు.

"అమ్మయ్య! నాకు తెలుసురా నేనంటే నీకెంత ప్రేమో!"

"అది కాదురా భీవుడూ! గారెలు ఓ.కే. నువ్వుల ఉండలే నా కసలు నచ్చవు."

ఇంక ఏడవడానికీ, అరవడానికీ కూడా ఓపికలేక గజగజా ఫిట్సొచ్చినవాడిలా వణికిపోతున్న భీవుడిని చూసి సుబ్బుకి జాలేసింది. ముఖం మీద నీళ్లు జల్లి, ప్రేమగా కళ్లు తుడిచాడు. ఆప్యాయంగా కౌగిలించుకోబోయి, భీవుడి చీపురుపుల్ల పర్సనాల్టీ చూసి జంకి ఆ ప్రయత్నం విరమించుకున్నాడు. "ఇంక ఏడిపించనుగానీ.. చెప్పరా భీవుడూ!" అన్నాడు ప్రేమగా.

జాలిజాలిగా ఏడుస్తూ, ముక్కు చీదుతూ, వెక్కిళ్లు పెడుతూ, చెప్పడం మొదలు పెట్టాడు భీముడు తన పెళ్లి కథని.

భీమారావు మరదలు సుకుమారి. వందెకరాల మాగాణీ, మామిడి తోటలూ, బోలెడు ఆస్తీ ఉన్న సూరయ్య గారి ఏకైకసంతానం తల్లిలేని పిల్ల కదా అని అతిగారాబం చేసీ, అడిగినవన్నీ తినిపించీ, ఆ పిల్లని ఏనుగు గున్నలా తయారుచేశాడు తండ్రి.

తండ్రి లేని మేనల్లుడు భీమారావుని చేరదీసి చదివించి, ఉద్యోగం వేయించి సిద్ధంగా ఉంచాడు కూతురి కోసం. కూతురి పెళ్లి చేశాక పల్లెలో ఆస్తులు అమ్మేసి పట్నానికి మకాం మార్చి, కూతురూ, అల్లుడూ, తనూ, చెల్లెలూ ఓ చోటే ఉండాలని ప్లానేశాడు.

ఆ సంక్రాంతికి చెల్లెలినీ, మేనల్లుడినీ ఇంటికి పిల్చి వైభవంగా పండుగ జరిపించి ఖరీదైన బట్టలు పెడుతూ, తన మనసులోని మాటని కూడా బైటపెట్టాడు. అంతేకాదు, పెళ్లి ముహూర్తం కూడా పెట్టించేశానని అగ్నిహోత్రావధాన్లులా చెప్పాడు తాంబూలం మేనల్లుడి చేతిలో పెడుతూ.

అప్పుడు బాంబు పేల్చాడు భీముడు తనకీ పెళ్లి ఇష్టంలేదని.

"ఏం మాయరోగం?" గర్జించాడు సూరయ్య

### తిట్టు ఖరీదు రెండురూపాయలు

ఆఫీసు ఎకౌంట్సు రాయడంలో నిష్ణాతుడైన శ్రీ అనుమకొండ సూర్యనారాయణ సుప్రసిద్ధ చిత్ర నిర్మాత, దర్శకుడు అయిన శ్రీ గూడ వల్లి రామబ్రహ్మం వద్ద ప్రొడక్షన్ మేనేజరుగా చాలాకాలం పని చేశారు. శ్రీ రామబ్రహ్మం యెంత విశాలహృదయుడో అంత కోపిష్ఠి కూడా. ప్రతి చిన్న విషయా నికీ ఆగ్రహపడి ఆఫీసులో అందర్నీ కసురుకునేవారు. వారి ఉదార స్వభావం అందరికీ తెలిసిందే కనుక యెవరూ అంతగా పట్టించుకునే వారు కాదు. ఒక చిత్రం పూర్తిఅయి విడుదల అయ్యాక ఆఫీసులో అందరికీ రిలీజ్ లెటర్లు యిచ్చారు. శ్రీ సూర్యనారాయణకు కూడా యిచ్చి, చిత్రనిర్మాణపు లెక్కలన్నింటినీ అప్పజెప ్పమన్నారు. ఆ లెక్కల జాబితాలో "నన్ను తమరు ఈ చిత్ర నిర్మాణసందర్భంలో 642 సార్లు తిట్టారు" అని చివరన రాశారు శ్రీ సూర్యనారాయణ. ఇది చూసిన శ్రీ గూడవల్లి తిట్టుకు రెండు రూపా యల వంతున లెఖ్ఖగట్టి 1284 రూపాయలను అందజేసి తన ఉదారస్వభావాన్ని ప్రదర్శించుకున్నారు.

## రాఘవ రసమయస్ఫూర్తి

సుప్రసిద్ధ రంగస్థలనటుడు ఆచార్య బళ్లారి రాఘవ 'ఆర్టు లవర్స్ లీగ్' అనే సంస్థను స్థాపించి దేశమంతా పర్యటించి అనేక నాటకాలను ప్రదర్శించి అశేషప్రజలను రంజింపజేశారు. ఒకసారి 'చంద్రగుప్త'లో చాణక్యుడిగా రాఘవ స్టేజ మీదకు వచ్చారు. తెర తీయగానే శ్మశానవాటిక దృశ్యం ప్రారంభం కావాల్సివుంది. ఇంతలో ఒక కుక్క వేదికకు అటు వైపు నుంచి ఇటు వచ్చింది. తెర వెనుక నిలబడ్డ ఇతర నటీనటులు, నాటక నిర్వాహకులు ఇది చూచి చాలా ఆదుర్దాపడ్డారు. ఆచార్య రాఘవ అతి సమర్థతతో కుక్క వంక ఒకసారి సాలోచనగా చూచి "శునకమా! వచ్చితినా, రమ్ము. ఈ శ్మశానవాటిక నాదే కాదు, నీది కూడాను" అని ఆ ఘట్టాన్ని ఎంతో రక్తి కట్టించారు. కుక్కను కావాలనే పంపారని ప్రేక్షకులనుకున్నారట! రాఘవ సమయస్ఫూర్తికి ఇదొక ఉదాహరణ.

కళ్లెర్రచేసి.

"అది కాదు మామయ్యా! సుక్కుతో కలిసి బైటకెళ్తే మమ్మల్ని చూసిన వాళ్లంతా నంబర్ టెన్ అంటున్నారు."

"అంటే?" సూరయ్యకి అర్థం కాలేదు.

"నేనేమో ఒకటిలా బక్కగా... సుక్కు సున్నాలా గుండ్రంగా.."

గుండె గుభేల్మంది సూరయ్యకి. అనుకున్నంతా అయింది. వీడిని వదిల్తే కూతురికి మరీ జన్మలో పెళ్లి కాదు. అది ఖాయం! ఏదో ఒకటిచెయ్యాలి. ఆలోచనలో పడింది సూరయ్య లిటిగెంటు బుర్ర.

పైకి మాత్రం "పోరా! ఏదో మేనల్లుడివి మీ అమ్మ ఏడుస్తుంది గదానని జాలిపడి పిల్లనిస్తానన్నాను గానీ, నే తల్చుకుంటే రేపీపాటికి పెళ్లికొడుకులు క్యూ కట్టి నిలబడతారు నా కూతురి కోసం. అసలు మీ గతిలేని సంబంధం నేనే కాన్సిల్ చేస్తున్నా పొండి!" అన్నాడు బింకంగా.

భీముడికి ఆనందంతో మూర్ఛవచ్చినంత పనైంది. ఎగిరి గంతేశాడు. "థాంక్యూ మామయ్యా!" అన్నాడు పొంగిపోతూ.

"కుర్రకుంకా, పూర్తిగా విని చావు! మమ్మల్ని నమ్మించి మోసం చేసినందుకు పరిహారంగా సుక్కుకి నచ్చే పెళ్లికొడుకుని నువ్వే వెతికి పెట్టాలి. నీ కోసం ఖర్చు చేసిన సొమ్ముకి అసలు -వడ్డీల కింద నా కూతురికి గజ్జెల వడ్డాణం చేయించి పెట్టాలి" అన్నాడు.

మరుక్షణం సూరయ్య కాళ్ల మీద పడిభోరున ఏడ్చాడు భీమారావు. కొంచెం దయచూడమని ప్రాధేయపడ్డాడు. శిక్షలో రాయితీ ఇమ్మని వేడుకున్నాడు. తన సర్వీసులో వచ్చే జీతం మొత్తం కలిపినా సుక్కు 'నడుం'కి సరిపోయే వడ్డాణం చేయించడం సాధ్యంకాదని మొత్తుకున్నాడు.

జాలిపడి చిన్న పనిష్మెంట్ ఇచ్చి వదిలేశాడు సూరయ్య మేనల్లుడికి. ఆ ప్రకారం సుకుమారిని భీమారావూ, అతని తల్లీ రెండు నెలలపాటు భరించి పోషించాలి. ఆ రెండు నెలల కాలంలోనూ సుకుమారికి అలక, కోపం ఏడుపు లాంటివేవీ రానివ్వకూడదు.

ఆమె ఏం కోరినా తక్షణం అందిస్తూ జాగ్రత్తగా మెసులుకోవాలి. అలా ఆ రెండు నెలలూ విజయవంతంగా గడిస్తే తన కూతుర్ని తను తీసుకుపోతాడు. భీముడు పెళ్లి గండం గడచి గట్టెక్కుతాడు.

ఆ ప్రోగ్రాం మధ్యలో ఏ కారణం చేత ఫెయిల్ అయినా, సుకుమారిని భీమారావు చచ్చినట్టు పెళ్లి చేసుకోవాలి, తప్పదు! లేదా మరో పెళ్లికొడుకుని వెతికి పెట్టాలి. లేదా గజ్జెల వడ్డాణం చేయించి ఇవ్వాలి అంటూ మూడు ఛాయిస్‌లు ఇచ్చాడు.

ప్రస్తుతం నెలరోజులుగా సుకుమారి భీముడి ఇంట్లోనే ఉంది. ఈ నెల్లాళ్లలోనూ భీముడికి పదివేలు అప్పు అయింది. అతని తల్లికి బీపీ ఎక్కువైంది.

భీముడు సుబ్బారావుతో తన గోడు చెప్పుకోవడానికి ముందు రోజు ఏం జరిగిందంటే...

డ్రెస్సింగ్ టేబుల్ ముందు సైడు పోజులో నిలబడి అందం చూసుకుంటూంది సుక్కు అని పిలవబడే సుకుమారి.

"ఛీ! మరీ ఇంత చిన్న అద్దాలేమిటో! చక్కగా పెద్ద సైజు అద్దంపెట్టించొచ్చు కదా బావా!" ముద్దుముద్దు గా గునిసింది.

"డిఫరెన్సు అద్దం సైజులో లేదు సుక్కూ!" నసిగాడు భీమారావు.

"అయితే నేనే అద్దం పట్టని సైజులో ఉన్నానా?" సుక్కు ముక్కుపుటాలు అదిరాయి. రెప్పలు టపటపలాడాయి. చేతులు కళ్లమీది కెళ్లాయి.

అమ్మో. డేంజర్. ..డేంజర్... సుక్కు అలక.. అమ్మ ఏడుపు... మామయ్యకోపం.... గజ్జెల వడ్డాణం. వణికిపోయాడు భీమారావు అయినా వెంటనే సర్దుకొని "సుక్కూ! అన్నట్టు నీ అందం చూస్తూ వచ్చిన పని మరిచిపోయాను. ఈ మైసూరుపాకులు నీకోసం చేసింది అమ్మ. తిని చూడు" ప్రేమగా పళ్లెం అందించాడు. అమ్మయ్య! మూడ్ మారింది అనుకొని సంతోషించే లోపలే బాంబులా పేలింది సుక్కు ప్రశ్న.

"అయితే బావా! నిజం చెప్పు. నేనెలా ఉంటాను?"

"ఓ వంద గ్రాములు అటూ ఇటూగా ఐరావతంలా ఉంటావు. నీకేం తక్కువ సుక్కూ?" ఆరాధనగా చెప్పాడు.

"ఐరావతం అంటే ఎవరు బావా?" అమాయకంగా అడిగింది సుకుమారి.

"ఓ దేవకన్య. చాలా నాజూకుగా అందంగా పాకం కాజాలా ఉంటుంది. అంటే అచ్చు నీలాగన్నమాట!"

సుకుమారి తెగ మురిసి పోతుంటే గండం గడిచిందని హాయిగా నిట్టూర్చి బయటపడ్డాడు భీముడు.

అయితే ఆ రాత్రే ఓ ఘోరం జరిగిపోయింది. సుక్కు కలలోకి పాకం కాజాలు వచ్చాయి. అప్పటికి నెల రోజులుగా డే అండ్ నైటు సర్వీసు పద్ధతిలో పిండివంటలు చేసీ చేసీ సుక్కుని



నిర్విరామంగా అందించీ అందించీ విసిగిపోయిన భీముడి తల్లి ఆ అర్ధరాత్రి కూర్చొని పాకంకాజాలు చెయ్యడం తన వల్ల కాదని చేతులెత్తేసింది. కాకుంటే కాశీనో, రామేశ్వరమో పోతాను గానీ ఈ ఏనుగు పిల్లకోసం గాడిదచాకిరీ చెయ్యడం నా వల్ల కాదని భీష్మించుకుని వీధి గడపలో కూర్చుంది మూటా ముల్లే సర్దుకొని.

అటు తల్లికీ, ఇటు సుకుమారికీ నచ్చచెప్పలేక కుడితిలో పడ్డ ఎలుకలా, శ్లేష్మంలో పడ్డ ఈగలా, బల్లి నోట్లో పురుగులా గిలగిల్లాడాడు భీముడు.

సంగతి తెలుసుకుని వచ్చిన సూరయ్య అరిచి.. తిట్టి నానాగోలా చేసి నెలాఖరుకల్లా సుకుమారికీ, భీమారావుకీ పెళ్లి నిశ్చయించి వెళ్లిపోయాడు చంకలు గుద్దుకుంటూ.

అదీ జరిగిన కథ....

అంతా విన్నాక భళ్లున నవ్వేశాడు సుబ్బారావు. "పోరా, నీదో గోల! అంత ఆస్తీ, అంత మంచి టేస్టూ ఉన్న అమ్మాయి ఏరి కోరి వస్తుంటే కళ్లకద్దుకొని పెళ్లాడక నీలుగుతావేం? అదే నేనైతేనా, ఎగిరి గంతేసి చేసుకునేవాడిని. సరే గానీ పెళ్లి భోజనం విషయంలో నా సలహా మాత్రం మరిచిపోకురోయ్!' గట్టిగా భీముడి భుజం మీద చరిచి తన ఆఫీసు వైపు వెళ్లిపోయాడు.

విరిగినంత పనైన భుజం మీద నిమురుకుంటూ "ఈ వెధవ సంగతి తెలిసీ వీడికి చెప్పుకోవడం నాదే బుద్ధితక్కువ!" తిట్టుకుంటూ తన ఆఫీసు గుమ్మం ఎక్కుతున్న భీముడికి లైటు వెలిగింది సడన్‌గా...!

ఏమన్నాడు సుబ్బిగాడు? ఆహా సమస్య తీరింది! చొక్కా చించుకొని "యురేకా... యురేకా!" అని అరుస్తూ పరుగెడుతున్న అతన్ని రాబోయే దసరాకి ఆర్కిమెడీసు వేషం రిహార్సలా అనుకొని ఆశ్చర్యంగా చూశారు కొందరు. మరికొందరు ఉత్సాహవంతులు పిచ్చాడనుకొని రాళ్లు తీశారు. ఇంకొందరు పెద్దమనుషులు వడదెబ్బ వెరైటీగా తగిలి ఉంటుందనుకొని జాలిపడ్డారు.

ఆయాసంతో తన ముందు వగరుస్తూ నిలబడ్డ భీముడిని ఆశ్చర్యంగా చూశాడు సుబ్బారావు.

"ఒరే సుబ్బూ! నా పెళ్లి భోజనంలో నువ్వేం అడిగావురా. బూరెలూ, పులిహోరా. బొబ్బట్లూ కదూ? వాటితోపాటు పెరుగ్గారెలూ.. చక్కెర పొంగలీ, కజ్జికాయలూ అన్నీ చేయిస్తాను నీ కిష్టమేనా?"

ఆప్యాయంగా అడిగాడు సుబ్బు కళ్లలోకి చూస్తూ. కదిలిపోయి కన్నీరు కార్చాడు సుబ్బారావు. "ఒరే భీముడూ! ఎంత మంచివాడివిరా నువ్వు?" అని మాత్రం అనగలిగాడు ఎలాగో గొంతు పెగల్చుకొని.

"అయితే ఒక షరతు. నేను పెళ్లి కొడుకుని కాను పెళ్లిపెద్దని మాత్రమే!"

"మరి.. పెళ్లికొడుకు లేకుండా పెళ్లి ఎలా?" ఆశ్చర్యంగా అడిగాడు సుబ్బారావు.

"లేకపోవడం ఏమిట్రా? కొండంత పెళ్లికొడుకువు నువ్వున్నావుగా? చెప్పరా సుబ్బూ. మా సుకుమారిని చేసుకోవడం నీకు ఇష్టమేనా?..." ఇంకా మాట పూర్తికాకుండానే కెవ్వుమన్నాడు భీమారావు.

అప్పటికే ఎలకపిల్లని చంకనేసుకున్న ఏనుగులా భీముడిని భుజానేసుకొని బయల్దేరాడు సుబ్బారావు. సుకుమారిని చూడడం కోసం!! ■






ప్రారంభించాం
సీనియర్ సిటిజన్స్
డిపాజిట్ పథకం
60 సం ॥ లు మరియు పైబడిన వారికోసం

కనీసపు డిపాజిట్ రూ.10000.-

| | |
|---|---|
| 1 సం॥నుండి 2సం॥లోపు | 10.5 % |
| 2 సం ॥లు మరియు పైబడి | 11.00 % |

ది ఆర్యాపురం కో - ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ లి.,
గోకవరం బస్ స్టాండ్ ఎదురుగా, రాజమండ్రి. 533104. ఫోన్: 475681.473550
TAARA Ph: 464736.






* కర్షక్ వాకింగ్ ట్రాక్టర్ (టిల్లర్)
రవాణా - దమ్ము - దుక్కిలో అపార శక్తి గలది. "కర్షక్"తో రైతుకు సుఖసౌఖ్యాలతో పంట వృద్ధి చెందును "కర్షక్" పరికరాలు అనేకం
రత్నం ఇంజనీర్స్ డో.నెం. 36-26-7, ఇన్నీసుపేట, కోటిపల్లిబస్టాండ్, రాజమండ్రి, ఫోన్: 429161, 422983




"కర్షక్" టిల్లర్‌లో ఉండే ఉపయోగాలు/ ప్రయోజనాలు మరే ఇతర టిల్లర్స్‌లోనూ లేనటువంటిది. "కర్షక్" టిల్లర్ ఆధునిక వ్యవసాయ సాంకేతిక విజ్ఞానముతో ఎన్నో నవీన పరికరాలతో ఎన్నో ప్రయోజనాలు, మరే ఇతర టిల్లర్స్‌లోనూ సాధ్యం కానటువంటిది. ఆధునిక టిల్లర్ "కర్షక్".

ఆథరైజ్డ్ డీలర్స్: శ్రీకాకుళం: అనంతకృష్ణ ఎంటర్‌ప్రైజెస్, ఫోన్: 08942-21174, కరీంనగర్: శ్రీ మహేశ్వరి ఆగ్రో ఏజన్సీస్, ఫోన్: 87324-76737, నెల్లూరు: శ్రీ పవన్ ట్రేడర్స్, ఫోన్: 311029, మచిలీపట్నం: శ్రీ సాయి ఎంటర్‌ప్రైజస్, ఫోన్: 24671, 20621, విశాఖపట్నం: రత్నం ఎంటర్‌ప్రైజస్, లీలామహల్ జంక్షన్, ఫోన్: 560294, 745205, గుంటూరు: సిరి ఎంటర్‌ప్రైజస్, ఫోన్: 211444, 223113, హాలియా (నల్గొండ జిల్లా): రాజా ఏజన్సీస్, ఫోన్: 78061 మరియు ఒరిస్సా, వెస్ట్ బెంగాల్, గుజరాత్‌లలో డీలర్స్ కలరు.

భారతదేశంలో ఏరియాల వారీగా డీలర్‌షిప్ కొరకు సంప్రదించగలరు.



Cobota
1 to 62.5 KVA



బార్ & రెస్టారెంటు - ఆక్వా రైతులకు - ఇతర సంస్థలకు
'కొబోట' జనరేటర్స్, ఇన్వర్టర్లు నాణ్యతగలవి & పంపుసెట్లు ట్రాలీతో - ధర తక్కువ
రత్నం ఎంటర్‌ప్రైజస్, రాజమండ్రి. ఫోన్: 429161, 422983
(ఇన్నీసుపేట, కోటిపల్లి బస్టాండ్‌లోకి మార్చబడినది)